ఆరు గ్యారెంటీలకు 38,062 దరఖాస్తులు

మహబూబాబాద్, డిసెంబర్ 29 : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల కోసం ప్రజల నుంచి ఇప్పటివరకు 38,062 దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ కే శశాంక తెలిపారు. జిల్లాలోని 461 గ్రామ పంచాయతీలు, మహబూబాబాద్, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీల్లో 28, 29 తేదీల్లో 192 సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లాలో 51,565 కుటుంబాలు ఉండగా, 38,062 దరఖాస్తులు అందాయన్నారు.

డెస్క్ బెంచీలు అందజేసిన మౌనికారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఉత్తమంగా చదివి ఉన్నతంగా ఎదగాలి

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి
- ఎన్నారై మిత్రుల సహకారంతో జీబీ తండా పాఠశాలకు డెస్క్ బెంచీల అందజేత

తొర్రూరు, డిసెంబర్ 29: చిన్నతనం నుంచే ఏకాగ్రతతో ఉత్తమంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో పాఠశాల విద్యార్థులు అడిగిన కోరిక మేరకు మండలంలోని గుడిబండ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం ఆమె వివాహదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రవాస భారతీయురాలు చింతల మౌనికారెడ్డి ఆర్థిక సహకారంతో 30 డెస్క్ బెంచీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదిగి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అనంతరం యశస్వినిరెడ్డి-రాజారాంమోహన్ రెడ్డి దంపతులు, దాత మౌనికారెడ్డిని తండావాసులతోపాటు నాయకులు సన్మానించారు. ఎంఈవో గుగులోత్ రాము, కాంగ్రెస్ నేతలు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, హమ్యానాయక్, హనుమాండ్ల తిరుపతి రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, పెదగాని సోమయ్య, రవినాయక్, మేకల కుమార్, అశోక్‌రెడ్డి, రాజేశ్‌యాదవ్, అభిరాంనాయక్, రాజు, ప్రవీన్, కుమారస్వామి పాల్గొన్నారు.

నరేశ్‌రెడ్డి ఇంట్లో పార్టీ శ్రేణులతో రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

నూకల నరేశ్ ఇంటికి హరీశ్‌రావు

మరిపెడ, డిసెంబర్ 29 : మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామంలోని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేశ్ రెడ్డి ఇంటికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్చనకు బంగారు నంది పురస్కారం

కురవి, డిసెంబర్ 29: మండల కేంద్రానికి చెందిన అర్చనకు శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బంగారు నంది పురస్కారం ప్రదానం చేశారు. ముంజూల అర్చన నాట్యంలో అద్భుత ప్రతిభ కనపరుస్తూ 9 రాష్ట్రాల్లో 30పైగా అవార్డులు సాధించింది. సినీ నటులు, నిర్మాతలు గౌతమ్ రాజు, పసునూరి శ్రీనివాసులు, డాట్టైటాస్ గొర్లె డైరెక్టర్ మిస్సీ మినిస్ట్రీస్, యువ జన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి కృష్ణంరాజు అర్చనకు పురస్కారం అందజేశారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

- రెండో రోజు దరఖాస్తుల స్వీకరణ
- పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తాం
- ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం/గూడూరు/ఇనుగుర్తి/నెల్లికుదురు, డిసెంబర్ 29 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూ క్యా మురళీనాయక్ అన్నారు. శుక్రవారం ఆయన కేసముద్రం మండలంలోని ధర్మారంతండా, నర్సింహులగూడెం, భవానిగడ్డతండా, గాంధీనగర్, తౌర్యతండాలో, ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లిలో, గూడూరు మండలం పొనుగోడు గ్రామంలోని రైతువేదిక భవనంలో, నెల్లికుదురు మండలంలోని బోటిమీదితండా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామసభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీలను అందజేస్తామన్నారు. దరఖాస్తులు తీసుకున్న తర్వాత రెండు నెలల్లో డిజిటలైజేషన్ చేసి అర్హులకు గ్యారెంటీలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని చెప్పారు. అలాగే నెల్లికుదురు మండలంలోని రత్తిరాంతండా, సీతారాంపురం, హేమ్లతండాల్లో కూడా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. కేసముద్రంలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ భూక్యా శ్రీనివాస్‌నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఇనుగుర్తిలో జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ మామిడి శోభన్, ప్రత్యేక అధికారి రామకృష్ణ, ఎమ్మార్వో తోట సూర్యనారాయణ, ఎంపీడీవో రవీందర్, గూడూరులో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీవో రోజారాణి, స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, ఏవో రాకేశ్, నెల్లికుదురులో జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ అమని, ప్రజా పాలన నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యనారాయణ, మండల ప్రత్యేకాధికారి రామారావు, ఏసీడీఈ మండుల శ్రీరాములు, ప్రజా పాలన టీం లీడర్ రాజు పాల్గొన్నారు.



కేసముద్రం: దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పకడ్బందీగా అమలు చేయాలి : మున్సిపల్ చైర్మన్

మహబూబాబాద్: ఆరు గ్యారెంటీలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, బీఆర్ఎస్ నాయకులు కర్నూరపు గోపి, అంబాల శివకుమార్ పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తును పరిశీలించాలి : ఆర్డీవో..

మహబూబాబాద్ రూరల్: ప్రజాపాలనలో భాగంగా ప్రజలు ఇచ్చే దరఖాస్తులను మండల నోడల్ అధికారులు పరిశీలించిన అనంతరం కౌంటర్లలో తీసుకోవాలని మండల నోడల్ అధికారి అలివేలు సూచించారు. శుక్రవారం మండలంలోని పరిధిలోని బోడగుట్టతండా, రేగడితండా, ఇందిరానగర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరన కౌంటర్లను సందర్శించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

గార్లలో

గార్ల: మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శుక్రవారం జడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం వందరోజుల్లో కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఎంపీడీవో రవీందర్, సర్పంచ్ బుజ్జీ పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం: మండలంలోని నర్సతండా, చర్లపల్లి, కంబాలపల్లి, కస్తూరినగర్ గ్రామాల్లో శుక్రవారం రెండో రోజూ ఆరు గ్యారెంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజనరేందర్, తహసీల్దార్ ఇమ్మానియల్, ఎంపీడీవో సత్యరాయణరెడ్డి, సర్పంచ్ కృష్ణకుమారి, సీతారాములు, రాజు పాల్గొన్నారు. బయ్యారం, కొత్తపేట గ్రామాల్లో సెక్రటరీలు శ్రీధర్, అలీ, జీపీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి దరఖాస్తు ఫాంలను అందజేశారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: ప్రభుత్వం ఆరు గ్యారెటీ పథకాలను త్వరగా అమలు చేయాలని ఎంపీపీ టీ సుశీల అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహపురం బంజర గ్రామంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. సర్పంచ్ మదారికాలు, ఎంపీడీవో భారతీ, ఎంపీ వో సోంలాల్, ఏఈవో మౌనిక ఉన్నారు.

తొర్రూరు: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ వొలాద్రి ఉమా మల్లారెడ్డి సూచించారు. మండలంలోని వాల్యతండాలో 149, ఆగపేటలో 98, రామానుజపురంలో 149, వేమపల్లిలో 190 దరఖాస్తులతో పాటు జనరల్ దరఖాస్తులు 130 స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. డీటీ శ్రీలత, ఎంపీవో అఫ్సర్‌పాషా, ఆర్ఐ నజ్జీద్దీన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండలంలోని మంగోరిగూడెం, మన్నెగూడెం గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో శ్యాం సుందర్ మాట్లాడారు. మంగోరిగూడెంలో 411, మన్నెగూడెంలో-242 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎస్సై సంతోష్ కుమార్, మండల ప్రత్యేకాధికారి విజయ్‌కుమార్, ఎంపీవో యాకయ్య ఉన్నారు.

తొర్రూరులో..

తొర్రూరు: ప్రజాపాలనకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషర్ సరస్వతి అన్నారు. శుక్రవారం 5, 6, 7వ వార్డుల్లో నిర్వహించిన సభల్లో జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ సునీతాజైసింగ్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ మేనేజర్ కట్టా స్వామి, కౌన్సిలర్ రాము, నాయకులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయిసుధీర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజమాన్‌సింగ్‌తండా, మోత్యాతండాలో ఉదయం జడ్పీటీసీ ప్రజాపాలన ప్రారంభించారు. అలాగే మధ్యాహ్నం పోచారం, పడమటి తండాల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

అర్హులందరికీ గ్యారెంటీలను అందిస్తాం..

ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్

డోర్నకల్, డిసెంబర్ 29: అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అందజేస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రూనాయక్ అన్నారు. డోర్నకల్ మండలం మన్నెగూడెం గ్రామ పంచాయతీ, డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు రాజుతండాలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకే దరఖాస్తుతో ఆరు గ్యారెంటీలను అందజేస్తామన్నారు. అనంతరం రాజుతండాలో మాజీ సర్పంచ్ బాదావత్ భీమానాయక్ (80) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సన్యాసయ్య, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, తహసీల్దార్ నాగభవాని, సీఐ ఉపేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, మాదా శ్రీనివాస్, కాలా సుమీర్ చంద్ జైన్, శీలం శ్రీను, ఎల్లావుల హరికృష్ణ, ఖాదార్ బాబా, కాలా సుశీల్ కుమార్ జైన్, సాధనాల వెంకటేశ్వర్లు, రామకోటి, నాని, మున్నా, రెడ్డిబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్..

సీరోలు మండలం మన్నెగూడెంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ నరేశ్, సర్పంచ్ కొండపల్లి రాధిక, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, ఎంపీటీసీ విజయ్‌పాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ వీరబాబు, మండల స్పెషల్ ఆఫీసర్ అనిల్, కార్యదర్శి గురుస్వామి పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

తొర్రూరు డివిజన్ హెచ్‌వో రాకేశ్

నర్సింహులపేట, డిసెంబర్ 29 : ఆయిల్ పామ్ సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చని తొర్రూరు డివిజన్ ఉద్యాన శాఖాధికారి రాకేశ్ సూచించారు. శుక్రవారం మండలంలోని బొజ్జన్నపేటలో ఆయిల్ పాం సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కింద ఉద్యాన శాఖ ద్వారా రాయితీతో సాగు చేసిన ఆయిల్ పామ్ తోట 16 ఎకరాల విస్తీర్ణం ప్రస్తుతం గెలల కోతకు మరో మూడు నెలల్లో సిద్ధంగా ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగు మన జిల్లా అనుకూలంగా ఉందని, రైతులు ఈ పంట సాగుకు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి అనిల్, రైతులు భూపాల్ రెడ్డి, పాపారావు, దామోదర్ రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జన్నపేటలో ఆయిల్ పామ్ సాగును పరిశీలిస్తున్న హెచ్‌వో రాకేశ్

రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక

గంగారం, డిసెంబర్ 29 : ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ పరిధిలోని గిరిజన విద్యార్థులకు జోనల్ స్థాయి క్రీడలను ఈ నెల 20, 21, 22 తేదీల్లో ఐటీడీఏ ఏటూరునాగారంలోని కుమ్రంభీం మినీ స్టేడియంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు ఖో-ఖో అండర్-17 విభాగంలో ఈసం సుస్మిత, సాలం రేష్మ, ఈసం రాజేశ్వరి, అండర్- 14 విభాగంలో ఐశ్వర్య, వాలీబాల్‌లో ఈసం వైష్ణవి రాష్ట్రస్థాయి ఎంపికైనట్లు పాఠశాల పీడీ ఈసం నాగేశ్వరావు తెలిపారు. జనవరి నెలలో భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాకలక్ష్మి, శాంత, కవిత, సుధాకర్, రమేశ్, రంజిత్ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

8 నుంచి యాసంగి సాగుకు నీటి విడుదల

తొర్రూరు, డిసెంబర్ 29: ఎస్సారెస్పీ రెండో దశ కాల్వల ద్వారా మహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఆయకట్టుకు యాసంగి సాగు కోసం జనవరి 8 నుంచి మార్చి 3 వరకు వారబందీ పద్ధతిలో నీటి విడుదల చేస్తామని పాలకుర్తి డివిజన్ నీటి పారుదలశాఖ డీఈ ఆర్ రమేశ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరాంసాగర్, లోయర్ మానేరు డ్యాం ఇతర రిజర్వాయర్‌ల్లో తగినంత నీటి లభ్యత లేనందున కాల్వల చివరి ఆయకట్టుకు సరిపడా సాగునీటిని అందించలేమన్నారు. ఆరుతడి పంటలను సాగు చేస్తూ రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కాల్వల చివరి ఆయకట్టుకు నీరిచ్చే అవకాశం లేనందున ఆ భూములకు సంబంధించిన రైతులు బావులు, బోర్లు సదుపాయాన్న వారు మాత్రమే ఆరుతడి పంటలు వేసుకోవాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

HOUSE FOR SALE

★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

CHANGE OF NAME

I the undersigned **KALSANI SRINIVAS REDDY** of etc., now lately called **KALSANI SRINIVAS** employed as Multi Purpose Health Supervisor (Male), Emp. I.D.No. 2130854, Dist. Medical and Health Office, Mahabubabad, Telangana State.

CHANGE OF NAME

★I, **KHADER SHARIEF** (Old Name) ,R/o. H.No. 14-3-203, Mandi Bazar, Waranagal-506 002 ,Telangna, India. I have changed my Name as **MOHMAD KHADER SHARIEF** (NewName) for all future purposes.
NTW-00

CHANGE OF NAME

★I, **PODEM RESHMA** (New Name), previously **PODEM RESHAMA** (Old Name), **W/o. PAYAM KRANTHI KUMAR,** R/o. H.No. 5-49/1, Peddagollagudem, Wazeedu Mandal, Mulugu Dist.-507136, T.S., solemnly declare.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీరిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నల్లబెల్లం, పటిక పట్టివేత

డోర్నకల్, డిసెంబర్ 29 : డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీలోని జగ్జీవన్‌రామ్ విగ్రహం శుక్రవారం ఉదయం నల్లబెల్లం, పటికను పట్టుకున్నట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. డోర్నకల్ ఎస్సీ బీసీ కాలనీ జగ్జీవన్‌విగ్రహం వద్ద శుక్రవారం ఉదయం ఎస్సై సంతోష్‌రావు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ వాహనాన్ని ఆపగా, అందులో ఉన్న నలుగురు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వాహనంలో 20 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటిక గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన వారిలో అజిత్‌రెడ్డి (ధనసరి గ్రామం, కేసముద్రం మండలం), పసిక మహిపాల్ రెడ్డి (ధనసరి గ్రామం, కేసముద్రం మండలం), నూకాల హరీశ్, (కేసముద్రం), షేక్ నాగూల్ వలి (లాలాపేట్, హైదరాబాద్) ఉండగా, వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్‌రావు, కానిస్టేబుల్ సైదులు, పాషా, రైటర్స్ కోటేశ్వరావు, రవి, పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

డోర్నకల్, డిసెంబర్ 29 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని కేజీబీవీ పాఠశాల, మైనార్టీ బాలికల పాఠశాలలో 460మంది విద్యార్థులకు దాత మాదా శ్రీనివాస్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చేతులమీదుగా దుప్పట్లు అందజేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు కాలా సుమీర్ చంద్ జైన్, కాలా సుశీల్ కుమార్ జైన్ సోదరులు కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 230 మందికి పెన్నులు, నోట్ పుస్తకాలు ఎమ్మెల్యే చేతులమీదగా అందజేశారు.

ప్రపంచ తెలుగు మహాసభల కరపత్రిక ఆవిష్కరణ

మరిపెడ, డిసెంబర్ 29: జనవరి 5 నుంచి మూడురోజుల పాటు హైదరాబాద్‌లో జరగనున్న ప్రపంచ తెలుగు మహాసభ కరపత్రాలను శుక్రవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ ఆవిష్కరించారు. ప్రముఖ కవి జహీరొద్దీన్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ నేతృత్వంలో కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ తెలుగు మహాసభల్లో కవులు, సాహితీ కారులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన

దంతాలపల్లి, డిసెంబర్ 29 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలపై స్క్రీన్ ప్లే స్క్రీన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోగ్రాం టీం లీడర్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి సృజన, ఏఎన్ఎంలు సుభద్ర, అనూష, సాయికృష్ణ పాల్గొన్నారు.

'రైతు రుణమాఫీ చేయాలి'

నర్సింహులపేట, డిసెంబర్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, అందులో ముందుగా రైతుల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు అలువాల వీరన్న డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీల స్కీంలు దరఖాస్తులకే పరిమితం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సుధాకర్, మోహన్, శ్రీనివాస్, భాను, లింగన్న, రామేశ్వరం, వెంకటరమణ, వెంకన్న, వెంకటయ్య, వీరయ్య ఉన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరన్న

భూమిపూజ చేస్తున్న పూజారులు, పాల్గొన్న భక్తులు

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కేసముద్రం, డిసెంబర్ 29 : మండలంలోని వెంకటగిరి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి బొమ్మనపల్లి రఘునాథాచార్యులు, కుమార శర్మ, ఆదర్శ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని పల్లెర్ల కేశవరావు ఇవ్వగా, ఎన్ఆర్ఐ పల్లెర్ల రమేశ్ రూ.10లక్షల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్, మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు, గాయత్రి గ్రానైట్స్ సహ యాజమాని దేవేందర్, మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్, ఆలయ కమిటీ సభ్యులు లింగాల శ్రీనివాస్‌రెడ్డి, గౌండ్ల మల్లయ్య, ఎలుక రాంరెడ్డి, సొల్లేటి సత్యనారాయణ, వెంకట్రావు, మంగ యాకయ్య, గౌండ్ల వెంకన్న, దామరకొండ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులపై అవగాహన ఉండాలి

నర్సింహులపేట, డిసెంబర్ 29 : బాలికల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ ఎన్ అరుణ సూచించారు. శుక్రవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణాపై తెలపాలన్నారు. హెల్ప్ లైన్ నంబర్స్ 1098, 181, 100, 1930పై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ శ్రీదేవి, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు సంధ్యారాణి, రాకేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అరుణ

కార్యకర్తలను కాపాడుకుంటాం

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ కన్వీనర్ బడే నాగజ్యోతి

కొత్తగూడ, డిసెంబర్ 29 : కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్